'పది' పరీక్ష కేంద్రంలో డీఈఓ సందర్శన

రాజాపేట పరీక్షా కేంద్రాన్ని సందర్శించిన డీఈఓ సత్యనారాయణ

రాజాపేట, మార్చి 26 : మండలంలోని రాజాపేట బాలుర, బాలికల, రఘునాథపురం పరీక్ష కేంద్రాలను బుధవారం జిల్లా విద్యాధికారి కందుల సత్యనారాయణ సందర్శించారు. ఈ సందర్భంగా పరీక్షకు హాజరైన విద్యార్థుల సంఖ్య ఎంఈఓ చందా రమేశ్‌ను అడిగి తెలుసుకొని, పరీక్ష కొనసాగుతున్న తీరును పరిశీలించారు. ప్రశాంత వాతావరణంలో పరీక్ష సజావుగా సాగించాలని సూచించారు.

పీడియాట్రిక్ విభాగంలో 1500 మందికి సేవలు

ఎయిమ్స్‌లో చికిత్స పొంది డిశ్చార్జ్ అయిన బాలుడు

బీబీనగర్, మార్చి 26 : ఎయిమ్స్ దవాఖానలో పీడియాట్రిక్ విభాగంలో 1500 మందికి విజయవంతంగా వైద్య సేవలు అందించి డిశ్చార్జి చేసినట్లు డైరెక్టర్ వికాస్ భాటియా అన్నారు. ఎయిమ్స్‌లో పీఐసీయూలో నేటితో 1500 వైద్య సేవలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా జీవీకే ఎమర్జెన్సీ మెడిసిన్ లెర్నింగ్ అండ్ రిసర్చ్ డైరెక్టర్ డాక్టర్ జీవీ రమణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎయిమ్స్ ప్రయాణంలో మరొక మైలు రాయిని చేరుకుందన్నారు. పీడియాట్రిక్ క్రిటికల్ కేర్ సేవలను మరింత బలోపేతం చేయాలన్నారు. తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న పిల్లలకు సాధ్యమైనంత ఉత్తమ సంరక్షణను అందించడంలో వైద్యులు, నర్సులు, పారామెడికల్ సిబ్బందిని అభినందించారు.

మతిస్థిమితం లేని వ్యక్తిని అనాథాశ్రమంలో చేరవేత

బీబీనగర్, మార్చి 26 : మండలంలోని కొండమడుగు మెట్టు వద్ద గత పదిరోజులుగా మతిస్థిమితం కోల్పోయి తిరుగుతున్న వ్యక్తిని మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ చీర అయిలయ్య గుర్తించి చౌటుప్పల్‌లోని అమ్మానాన్న అనాథాశ్రమ యాజమానికి పోలీస్ సిబ్బంది సమక్షంలో బుధవారం అప్పగించాడు. గ్రామస్తులు కడెం సాయి, రవి, చీర రమేశ్, నర్సింహ పాల్గొన్నారు.

ఎల్ ఆర్ఎస్ గడువును పొడిగించాలని తాసీల్దార్‌కు వినతి

సీనియర్ అసిస్టెంట్ హరికిషన్‌రావుకు వినతి పత్రం అందిస్తున్న సీపీఎం నాయకులు

బీబీనగర్, మార్చి 26 : ఎల్ఆర్ఎస్ గడువు ఈనెల 31తో ముగియనుండగా.. దాన్ని ఏప్రిల్ 30 వరకు పొడిగించి నామినల్ చార్జి వసూలు చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు కోమటిరెడ్డి చంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు. ఈ మేరకు స్థానిక తాసీల్దార్ ఆఫీస్‌లో బుధవారం సీనియర్ అసిస్టెంట్ హరికిషన్‌రావుకు పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందించి మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఎల్ఆర్ఎస్‌ను ఉచితంగా రెగ్యులరైజ్ చేస్తామని ఎన్నికల ముందు చెప్పి, ఇప్పుడు మాట మార్చిందని ఆరోపించారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, పట్టణ కార్యదర్శి వల్దాస్ సతీష్, నాయకులు పాల్గొన్నారు.

రాజాపేట తాసీల్దార్‌గా అనిత

బాధ్యతలు స్వీకరిస్తున్న అనిత

రాజాపేట, మార్చి 26 : మండల తాసీల్దార్‌గా ఇంద్రకర్ అనిత బుధవారం బాధ్యలు స్వీకరించారు. ఇంతకు ముందు ఇక్కడ పనిచేసిన దామోదర్ ఇటీవల బదిలీపై హైదరాబాద్ సీసీఎల్ఏకు వెళ్లారు. అక్కడ నుంచి అనిత బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఆమెకు డీటీ వెంకటేశ్వర్‌రెడ్డి, ఆర్ఐలు రమేశ్, నర్సింహ స్వాగతం పలికి అభినందనలు తెలిపారు.

సీనియర్ సిటిజన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా పూర్ణచందర్‌రాజ్

ఆత్మకూరు(ఎం),మార్చి 26 : తెలంగాణ ఆల్‌సీనియర్ సిటిజన్ అసోసియేషన్ జిల్లా కమిటీ సమావేశం బుధవారం భువనగిరిలో జరగ్గా.. మండల కేంద్రానికి చెందిన ప్రతికంఠం పూర్ణచందర్‌రాజ్‌ను అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పూర్ణచందర్‌రాజ్ మాట్లాడుతూ తల్లిదండ్రుల పోషణ కోసం ఇబ్బందులు పెడుతున్న వారిపై చర్యలు తీసుకోవడంతో పాటు వారి సమస్యలను పరిష్కరించడానికి సంఘం కృషి చేస్తుందన్నారు.

గౌడ సంఘం కొలనుపాక అధ్యక్షుడిగా రాజుగౌడ్

నూతన కమిటీకి నియామకపత్రం అందిస్తున్న అధికారి దశరథ

ఆలేరురూరల్,మార్చి 26 : మండలంలోని కొలనుపాక గీత పారిశ్రామిక సహకార సంఘం నూతన కమిటీని బుధవారం ఎన్నికల అధికారి, కోఆపరేటివ్ ఇన్‌స్పెక్టర్ దశరథ సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మాసపేట రాజుగౌడ్, ఉపాధ్యక్షులుగా కొటగిరి కృష్ణ, మడిపల్లి నర్సింహులు, ప్రధానకార్యదర్శిగా అరె అశోక్, కోశాధికారిగా దూడల సాగర్, డైరెక్టర్లుగా మిట్టపల్లి సుభాశ్, బీమగొని సారయ్య, గడ్డం సందీప్, మడిపెల్లి శ్రీధర్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో బైరి పాపరాజుగౌడ్, నల్లవాల సోమలింగం, బైరి భిక్షపతి, బైరి ఆనందం, కుమ్మరిండ్ల సోమేశ్వర్ తదితరులున్నారు.

తై బజార్ వేలం

వలిగొండ, మార్చి 26 : పట్టణ కేంద్రంలోని తై బజార్, కబేళాకు గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో బుధవారం బహిరంగ వేలం నిర్వహించారు. 2025-26 సంవత్సరానికి వేలంలో తై బజార్ హక్కులను మండల కేంద్రానికి చెందిన పల్సం రాజు రూ.2,78,500కు దక్కించుకున్నారు. కార్యక్రమంలో పంచాయతీ ప్రత్యేకాధికారి సందిప్‌రెడ్డి, అధికారి కేదారీశ్వర్, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, బాబు, కూర శ్రీనివాస్, మారగోని శ్రీనివాస్, బత్తిని లింగయ్య, అలివేలు, పబ్బు మల్లేశం, బెలిద శ్రీనివాస్, బత్తిని సత్యనారాయణ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ NAMASTHE TELANGANA CLASSIFIEDS

పాస్‌పోర్ట్ And OCI Card పోయినది

★ S ప్రభాకర్ రెడ్డి S/o. బాల్ రెడ్డి, R/o. H.no.4-11-202/1, చైతన్యపురి కాలనీ, G.V.గూడెం, నల్లగొండ, Town & Dist, అను నాయొక్క మనుమరాలు అయిన యానాల షణికారెడ్డి D/o. యానాల సందీప్ రెడ్డి కి చెందిన Passport No. AO4161857, United Sates Department of State and OCI card No A4104585 (File Reference No. USAH08B28N21) ఓరిజనల్ చైతన్యపురికాలనీ నుండి భాస్కరటాకీస్ రోడ్, నల్లగొండ ఆటోలో ప్రయాణిస్తుండగా పోయినవి. దొరికిన వారు సంప్ర|| 9440204111

NLG

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-

Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount 5% GST అదనం

నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.

నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | మిర్యాలపూడి : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777630 | తుంగతుర్తి : 9182777638

కాంగ్రెస్ నాయకులపై చర్యలు తీసుకోండి

- పోలీసులకు బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కర్రె వెంకటయ్య ఫిర్యాదు

పట్టణ సీఐకి ఫిర్యాదు చేస్తున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వెంకటయ్య

యాదగిరిగుట్ట, మార్చి 26 : అసభ్య పదజాలంతో దూషించడమే కాకుండా, బట్టలూడదీసి కొడుతామని తనను భయభ్రాంతులకు గురిచేసిన మున్సిపల్ మాజీ కౌన్సిలర్ ముక్కర్ల మల్లేశ్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకుడు గుండ్లపల్లి భరత్‌గౌడ్, ఇతర నాయకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కర్రె వెంకటయ్య బుధవారం సీఐ రమేశ్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 25 ఏళ్లుగా జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్, బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడిగా ప్రజలకు నిస్వార్థంగా సేవలు చేశానని, సమాజంలో మంచి పేరు కలిగిన తనను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అసభ్య పదజాలంతో దూషించి, రాజకీయం చేస్తే రోడ్డుపై తిప్పితిప్పి కొడుతామని భయభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. నాయకులు మాట్లాడిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారిందన్నారు. దీంతో తన మనోభావాలు దెబ్బతినడమే కాకుండా అవమానంతో కుంగిపోతున్నట్లు తెలిపారు. దీనిపై సమగ్ర విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన సీఐను కోరారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ ఇమ్మడి రామిరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గడ్డమీది రవీందర్‌గౌడ్, బీఆర్ఎస్ పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి, మాజీ సర్పంచులు తోటకూరి బీరయ్య, ఆరె మల్లేశ్‌గౌడ్, బీఆర్ఎస్ యువజన విభాగం మండల ప్రధాన కార్యదర్శి భీమగాని నర్సింహాగౌడ్ పాల్గొన్నారు.

28న సహకార సంఘం సర్వసభ్య సమావేశం

ఆత్మకూరు(ఎం), మార్చి 26 : ఈనెల 28న ప్రాథమిక సహకార సంఘం సర్వసభ్య సమావేశం జరుగనున్నట్లు పీఏసీఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్‌రెడ్డి, సీఈఓ యాస కిరణ్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి సంఘం సభ్యులు, రైతులు సకాలంలో పాల్గొనాలని కోరారు.

సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు : ఏఓ

యాదగిరిగుట్ట, మార్చి 26 : వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా మహిళా రైతులకు ఎస్ఎంఏఎం పథకం ద్వారా 50 శాతం సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లను అందించనున్నట్లు ఏఓ ఐ. సుధారాణి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి గానూ మండల వ్యాప్తంగా రూ. 2.63 లక్షల నిధులు మంజూరైనట్లు తెలిపారు. ఇందుకోసం మహిళా రైతులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మొత్తం 16 యూనిట్లు అందుబాటులో ఉండగా.. జనరల్ కు 14 యూనిట్లు, ఎస్సీలకు 2, ఎస్టీలకు 2 యూనిట్లను కేటాయించినట్లు పేర్కొన్నారు. ఇందులో బ్యాటరీ స్ప్రేయర్లు జనరల్‌కు 4, ఎస్టీకి ఒకటి, పవర్ నాప్‌సాక్ స్ప్రేయర్లు జనరల్‌కు 4, ఎస్సీకి ఒకటి, రోటోవీటర్లు జనరల్‌కు 4, విత్తనాలు, ఎరువులు వేసే యంత్రాలు జనరల్‌కు ఒకటి, కల్టివేటర్, ఎంబీ ప్లవ్, కేజీవీల్‌లు జనరల్‌కు 2 యూనిట్లను మండల పరిధిలోని వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అందించనున్నట్లు చెప్పారు. ఈ సబ్సిడీని పొందేందుకు మహిళల పేర్ల మీదే భూమి నమోదై ఉండాలని సూచించారు. పాస్ బుక్, ఆధార్ కార్డు, ఫొటో, బ్యాంకు ఖాతా జిరాక్స్‌ను జతపరిచి మండల వ్యవసాయాధికారి కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

యాదగిరిగుట్టలో నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

యాదగిరిగుట్ట, మార్చి 26 : యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలో గురువారం సాయంత్రం 4 నుంచి 6 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగనున్నట్లు ఏఈ సురేంద్ర బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సబ్ స్టేషన్‌లో పవర్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేస్తుండడంతో కొత్త గుండ్లపల్లి, పాతగుండ్లపల్లి, బీసీ కాలనీ, నల్లపోచమ్మవాడకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నామని వినియోగదారులు సహకరించాలని కోరారు.

దాతల సహకారం అభినందనీయం : ఎస్ఐ

బొమ్మలరామారం, మార్చి 26 : మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో వాటర్ ప్యూరిఫైర్ ఏర్పాటుకు దాతలు సహకరించడం అభినందనీయమని ఎస్ఐ నాగుల ఉపేందర్ అన్నారు. నాంచారిపేట గ్రామానికి చెందిన దాతలు కందాడి వెంకటరామిరెడ్డి, చంద్రకళ సహకారంతో వాటర్ ప్యూరిఫైర్‌ను ఏర్పాటు చేయగా బుధవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారులు విజయ్, మోజెస్, సిబ్బంది యాకయ్య, నర్సయ్య పాల్గొన్నారు.

పంచాంగం ఆవిష్కరణ

భువనగిరి అర్బన్, మార్చి 26 : పట్టణంలోని పచ్చలకట్ట సోమేశ్వరాలయంలో బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన విశ్వవసునామ తెలుగు నూతన సంవత్సర పంచాంగాన్ని ఆలయ కమిటీ చైర్మన్ కొల్లూరి రాజుతో కలిసి బ్రాహ్మణ సేవాసంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోచంపల్లి రమణారావు బుధవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆకారపు రమేశ్, గౌరవ సలహాదారులు పల్లెం కృష్ణమూర్తి, దానం రామేశ్వర్‌రావు, దేవరకొండ నర్సింహచారి, కప్పగంతుల నాగరాజు శర్మ, సభ్యులు పాల్గొన్నారు.

ఆపరాధ రుసుము 90శాతం మాఫీ

భువనగిరి అర్బన్, మార్చి 26 : 2023-24వ ఆర్థిక ఏడాదిలో పేరుకుపోయిన ఆస్తిపన్ను బకాయిలపై ఆపరాధ రుసుము 90శాతం మాఫీ చేసి కేవలం 10 శాతం చెల్లించే వెసులుబాటును ప్రభుత్వం కల్పించిందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ రామలింగం బుధవారం ప్రకటనలో తెలిపారు. మున్సిపాలిటీలో పెండింగ్ ఆస్తిపన్నుకు వన్‌టైం సెటిల్‌మెంట్ స్కీమ్, జీఓఆర్‌టీ నంబర్ 154 ద్వారా ఆపరాధ రుసుము 90శాతం తగ్గిస్తుందని, బకాయిలను ఈనెల 31 వరకు చెల్లించాలని సూచించారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు భద్రతా చర్యలు : ఏసీపీ మధుసూదన్‌రెడ్డి

జలాల్‌పూర్ చెరువు కట్ట వద్ద సోలార్ బ్లింకర్స్, బారికేడ్ల ఏర్పాటును ప్రారంభిస్తున్న ఏసీపీలు మధుసూదన్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి

భూదాన్‌పోచంపల్లి, మార్చి 26 : రోడ్డు ప్రమాదాల నివారణకు భద్రతా చర్యలు చేపడుతున్నట్లు చౌటుప్పల్ ఏసీపీ మధుసూదన్ రెడ్డి, ట్రాఫిక్ ఏసీపీ ప్రభాకర్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని శుభ ఫెర్టిలిటీ హాస్పిటల్ ఎండీ గోరంటి వినయ్‌కుమార్‌రెడ్డి సౌజన్యంతో అందించిన రెండు సోలార్ బ్లింకర్స్, రెండు బారికేడ్లు, సోలార్ లింక్ లైట్లను భూదాన్‌పోచంపల్లి మండలం జలాల్‌పూర్ చెరువు కట్ట వద్ద ప్రమాద స్థలంలో ఏర్పాటు చేసి బుధవారం వారు ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా వినయ్‌కుమార్‌రెడ్డిని సన్మానించారు. కార్యక్రమంలో చౌటుప్పల్ రూరల్ సీఐ రాములు, ట్రాఫిక్ సీఐ విజయమోహన్, ఎస్ఐ కంచర్ల భాస్కర్‌రెడ్డి, ట్రైనీ ఎస్ఐ వంశీ, ఏఎస్ఐ సైదిరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

రైతు అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం : నిరంజన్‌రెడ్డి

అడ్డగూడూరులో సమావేశంలో మాట్లాడుతున్న కొప్పుల నిరంజన్‌రెడ్డి

అడ్డగూడూరు, మార్చి 26: రైతుల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని సింగిల్ విండో చైర్మన్ కొప్పుల నిరంజన్‌రెడ్డి అన్నారు. మండలకేంద్రంలోని కార్యాలయంలో బుధవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్‌టీ రుణాలను క్రాప్ లోన్లుగా మార్చుకోవాలన్నారు. సాగునీరు లేక కొంతమేర పంట ఎండిపోయిందని, తాగునీటికి ఇబ్బందులు వస్తాయని చివరి దశలో నీళ్లు ఇవ్వలేదని చెప్పారు. సంఘంలో మొత్తం 1,123 మంది రైతులకు సంబంధించి రూ.6.73కోట్ల రుణాలున్నాయని, ఇందులో 750 మందికి రూ.4.26కోట రుణమాఫీ అయిందన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ చేడే చంద్రయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి, డైరెక్టర్లు పాల్గొన్నారు.

మహిళ అదృశ్యం

చౌటుప్పల్ రూరల్, మార్చి 26 : పట్టణానికి చెందిన మహిళ అదృశ్యమైందని బుధవారం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసుల వివరాలు.. పట్టణానికి చెందిన బుద్ధ సుజాత ఈనెల 24న ఇంట్లో చిన్న గొడవ జరుగడంతో చెప్పకుండా ఎటో వెళ్లిపోయిందని భర్త నాగరాజు ఫిర్యాదు చేశాడు. తాను పనికి వెళ్లి మధ్యాహ్నం ఇంటికి వచ్చేటప్పటికి తాళం వేసి ఉందని, అప్పటి నుంచి ఎంత వెతికినా భార్య, కుమారుల ఆచూకీ లభించలేదని ఆయన పేర్కొన్నాడు.

ప్రమాదవశాత్తు చెరువులో పడి వృద్ధుడు మృతి

చివ్వెంల, మార్చి 26: ప్రమాదవశాత్తు చెరువులో పడి వృద్ధుడు మృతిచెందిన ఘటన తుల్జారావుపేటలో బుధవారం చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికుల వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన బానోతు సీతారాం(75) గ్రామ శివారులోని చెరువు వద్ద గేదెలను మేపుతున్నాడు. ఈ క్రమంలో గేదెలు చెరువులోకి దిగగా వాటిని మళ్లించేందుకు వెళ్లి జారి చెరువులోని నీటి గుంటలో పడ్డాడు. సీతారాం కనిపించక పోవడంతో కుటుంబీకులు చుట్టుపక్కల వెతికారు. చివరికి చెరువులో శవమై కనిపించాడు. సీతారం కుమారుడు రమేశ్ ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ మహేశ్వర్ తెలిపారు.

ఆటో, ట్రాక్టర్ ఢీకొని మహిళా కూలీకి తీవ్రగాయాలు

మఠంపల్లి, మార్చి 26: ఆటో, ట్రాక్టర్ ఢీకొని ఓ మహిళా కూలీకి తీవ్ర గాయాలైన ఘటన మండల పరిధిలోని రఘునాథపాలెం గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. స్థానికులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన దైదా మానస ఆటోలో ఇతర కూలీలతో కలిసి కిష్టాపురం గ్రామంలో మిరప తోటలో పనులకు బయలుదేరారు. రఘునాథపాలెం మెయిన్ రోడ్డుపై వెళ్తున్న క్రమంలో నాయుడు గురవయ్య అనే వ్యక్తి అజాగ్రత్తగా ట్రాక్టర్ నడిపి ఆటోను ఢీకొట్టడంతో మానస కుడి కాలుకు తీవ్ర గాయాలయ్యాయి. మానసను చికిత్స నిమిత్తం తొలుత హుజూర్‌నగర్, అక్కడి నుండి హైదరాబాద్‌లోని ఓ ఆసుపత్రికి తరలించారు. మానస మామ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పి.బాబు తెలిపారు.

మరో ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

గరిడేపల్లి: మండల కేంద్రంలోని తాసీల్దార్ కార్యాలయం ఎదుట కోదాడ - మిర్యాలగూడ ప్రధాన రహదారిపై ట్రాక్టర్‌ను వెనుక నుంచి బైక్ ఢీకొట్టడంతో ఓ వ్యక్తికి గాయాలయ్యాయి. గ్రామస్తుల వివరాల ప్రకారం.. అప్పన్నపేటకు చెందిన గుర్రం పిచ్చిరెడ్డి గరిడేపల్లి నుంచి అప్పన్నపేట వైపు వెళ్తుండగా ముందున్న ట్రాక్టర్ డ్రైవర్ ఒక్కసారిగా బ్రేక్ వేశాడు. దీంతో ట్రాక్టర్‌ను బైక్ ఢీకొని పిచ్చిరెడ్డి కిందపడగా ముఖానికి స్వల్ప గాయాలయ్యాయి. స్థానికులు 108 అంబులెన్స్‌లో మిర్యాలగూడ ఆసుపత్రికి తరలించారు.

'పది' పరీక్షలో మాస్ కాపీయింగ్ కలకలం

చివ్వెంల, మార్చి 26: మండల పరిధిలోని జి.తిర్మలగిరి పాఠశాల పదో తరగతి పరీక్ష కేంద్రంలో మాస్ కాపీయింగ్ జరిగిందనే ప్రచారం కలకలం రేపింది. పరీక్ష కేంద్రం వద్ద చిట్టీలు కనిపించడం అనుమానాలకు తావిచ్చింది. బుధవారం గణిత శాస్త్రం పరీక్ష నిర్వహించగా వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు తమ విద్యార్థులకు చిట్టీలు అందించేందుకు తీసుకొచ్చారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. జాతీయ రహదారికి ఆనుకొని పరీక్ష కేంద్రం ఉండడంతో ఉపాధ్యాయులు కారులో వచ్చి చిట్టీలు అందిస్తున్నట్లు సమాచారం. బాధ్యతగా ఉండాల్సిన ఉపాధ్యాయులే ఇటువంటి చర్యలకు పాల్పడడంపై ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై పరీక్ష కేంద్రం నిర్వాహకులు అమృతారెడ్డిని వివరణ కోరగా పోలీసు బందోబస్తు నడుమ పరీక్ష ప్రశాంతంగా నిర్వహించామని, ఎటువంటి మాల్ ప్రాక్టీస్ జరగలేదని తెలిపారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి

- బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సీతయ్య

సమావేశంలో మాట్లాడుతున్న తాటికొండ సీతయ్య

తుంగతుర్తి, మార్చి 26: యాసంగి వరికోతలు ప్రారంభమైనందున తక్షణమే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తాటికొండ సీతయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తుంగతుర్తిలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రాలను ప్రారంభించకపోవడంతో రైతులు తక్కువ ధరకు బహిరంగ మార్కెట్‌లో ధాన్యం అమ్ముకుంటున్నారని తెలిపారు. సమావేశంలో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు గుండగాని రాములుగౌడ్, మండల నాయకులు తునికి సాయిలుగౌడ్, గోపగాని రమేశ్, ఉప్పుల నాగమల్లు, కొండగడుపుల వెంకటేశ్, బొజ్జ సాయికిరణ్, గోపగాని వెంకన్న, వెంకటేశ్, అఖిల్ పాల్గొన్నారు.

పది పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలి

- కలెక్టర్ ఇలా త్రిపాఠి

పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

కొండమల్లేపల్లి, మార్చి 26 : కొండమల్లేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పదో తరగతి పరీక్ష కేంద్రాన్ని బుధవారం కలెక్టర్ ఇలా త్రిపాఠి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరీక్ష కేంద్రంలో పోలీస్ బందోబస్తును పరిశీలించారు. పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని పోలీసులకు సూచించారు. పరీక్షకు హాజరైన విద్యార్థుల వివరాలు, పరీక్ష కేంద్రంలో వసతులు వంటి విషయాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థులకు అసౌకర్యం కలుగకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఆమె వెంట దేవరకొండ ఏఎస్పీ మౌనిక, ఆర్డీఓ రమణారెడ్డి, ఎంఈఓ నాగేశ్వర్‌రావు, జనార్దన్‌రెడ్డి, ఎస్ఐ రామ్మూర్తి పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాలు పెంచాలి

- డీఎంహెచ్ఓ పుట్ల శ్రీనివాస్

సమావేశంలో మాట్లాడుతున్న డీఎంహెచ్ఓ శ్రీనివాస్

చిట్యాల, మార్చి 26 : ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాల సంఖ్యను పెంచేందుకు ఆరోగ్య సిబ్బంది కృషి చేయాలని డీఎంహెచ్ఓ పుట్ల శ్రీనివాస్ సూచించారు. మండలంలోని వెల్మినేడు పీహెచ్‌సీని బుధవారం ఆయన తనిఖీ చేశారు. ఆస్పత్రిలో రికార్డులు, రోగుల నమోదు రిజిస్టర్లను పరిశీలించారు. అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. కార్యక్రమంలో వైద్యాధికారి ఉబ్బు నర్సింహ, సీహెచ్ఓ చక్రవర్తి, సూపర్‌వైజర్లు శ్యామల, లక్ష్మి, సిబ్బంది వీరారెడ్డి, ప్రసన్న కుమారి, హేమా, వరలక్ష్మి, త్రివేణి పాల్గొన్నారు.

నేరుగా విత్తే పద్ధతితో అధిక లాభాలు

- కేవీకే ప్రోగ్రాం కోఆర్డినేటర్ శ్రీనివాస్‌రావు

సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస్‌రావు

త్రిపురారం, మార్చి 26: వరిలో నేరుగా విత్తే పద్ధతి ద్వారా అధిక లాభాలు గడించవచ్చని కంపసాగర్ కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్.శ్రీనివాస్‌రావు అన్నారు. బుధవారం కేవీకేలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వరి సాగులో నేరుగా విత్తే పద్ధతి ద్వారా కూలీల కొరతను అధిగమించవచ్చని, ఎక్కువ పిలకలు వచ్చి దిగుబడి కూడా అధికంగా వస్తుందని తెలిపారు. వరి కోతల అనంతరం పెసర, జీలుగు, మినుము వంటి పంటలు వేసి పెరిగిన తరువాత భూమిలో కలియదున్నాలని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ పరిశోధనా స్థానం సీనియర్ శాస్త్రవేత్త ఎన్.లింగయ్య, ఏఓ పార్వతీచౌహాన్, శాస్త్రవేత్తలు చంద్రశేఖర్, ఎస్.రాములమ్మ, జల్‌కో హెచ్ఎన్ రామారావు, సుష్మా, కార్తీక్, రైతులు పాల్గొన్నారు.

దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలని నిరసన

కొరటికల్ గ